# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 355 | పేజీలు: 4 | వెల: 4/- | బుధవారం ● 10, జులై 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## 14 ఉత్పత్తుల విక్రయాలు నిలిపివేత

### సుప్రీంకు పతంజలి సంస్థ అఫిడవిట్



**న్యూఢిల్లీ,జూలై9 (నమస్తే ఉదయం):** 14 రకాల ఉత్పత్తుల విక్రయాలను నిలిపివేశామని పతంజలి ఆయుర్వేద సంస్థ సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. తయారీ లైసెన్స్ రద్దు అయిన తరవాత, ఆ ఉత్పత్తులను వెనక్కి తీసుకోవాలని దేశవ్యాప్తంగా ఉన్న తమ ఫ్రాంచైజీ స్టోర్లకు సూచించామని తెలిపింది. అలాగే వాటికి సంబంధించిన ప్రకటనలను ఉపసంహరించు కోవాలని మీడియా సంస్థలకు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించింది. తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసులో పతంజలి ఆయుర్వేద సంస్థ సుప్రీంకోర్టు విచారణను ఎదుర్కొంటోంది. దానిలోభాగంగా తప్పుదోవ పట్టించేలా వాణిజ్య ప్రకటనలు ఇచ్చారని నిర్ధరణ అయిన నేపథ్యంలో పతంజలిపై ఉత్తరాఖండ్ ప్రభుత్వం చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఈ సంస్థకు చెందిన 14 రకాల ఉత్పత్తులు, అనుబంధ విభాగం దివ్య ఫార్మసీ ఉత్పత్తుల తయారీ లైసెన్సును రద్దు చేసింది.



## కేసీఆర్... ముందుంది

# ముసళ్ల పండగ

- మీలా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయలే
- నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం
- బీఆర్ఎస్‌కు పుట్టగతులుండవ్
- మహబూబ్ నగర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**మహబూబ్ నగర్, (నమస్తే ఉదయం):** మేం మీలా దొంగ దెబ్బ తీయడం లేదు. మీలా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయలేదు. కేసీఆర్... ముందుంది ముసళ్ల పండగ అంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మహబూబ్ నగర్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...

మా ఎమ్మెల్యేలను నువ్వు గుంజుకున్నప్పుడు నీకు ప్రజాస్వామ్యం గుర్తు రాలేదా? బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటై ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూశారు. కాంగ్రెస్ పార్టీతో పెట్టుకుంటే నీకు పుట్టగతులు ఉండవని ఆనాడే చెప్పా. కేసీఆర్ ఇక నీకు రాజకీయ మనుగడ లేదు. చేతనైతే అభివృద్ధికి సహకరించు. లేకపోతే ఫామ్ హౌస్‌లోనే కూర్చో.

నాలుగు రోజులుగా హరీష్, కేటీఆర్ ఢిల్లీ చుట్టూ తిరుగుతున్నారు. తనదాకా వస్తే గాని వాళ్లకు నొప్పి తెలియలేదు. గ్రూప్స్, డీఎస్సీ పరీక్షలు వాయిదా వేయాలని మిగతా.. 2లో



## మహిళలకు హామీలిచ్చి

# మోసం చేస్తారా..

- ఇందిరా పార్క్ వద్ద మహిళా మోర్చా ధర్నా
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరును విమర్శించిన కిషన్ రెడ్డి

**హైదరాబాద్,జూలై9(నమస్తే ఉదయం):** ఇందిరాగాంధీ అధికారంలో ఉన్నప్పుడు కూడా తెలంగాణ మహిళలకు ఇంత అన్యాయం జరగలేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ధర్నాచౌక్ వద్ద భాజపా మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించిన ఘనత భాజపాదేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేని అనేక హామీలు ఇచ్చిందని విమర్శించారు. మహిళలకు ప్రతి నెల రూ. 2,500 ఇస్తామన్న రేవంత్ ప్రభుత్వం.. మిగతా.. 2లో

## 25 వేల గ్రామ సమైఖ్య సంఘాలకు

# కోటి సాయం

- కోటీశ్వరులను చేయాలన్న సిఎం సంకల్పం
- సీజన్‌లో 20.02 కోట్ల మొక్కలు నాటే లక్ష్యం
- సీజనల్ వ్యాధులు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు
- జల్లా కలెక్టర్లతో సిఎస్ శాంతికుమారి సమీక్ష

**హైదరాబాద్,జూలై9(నమస్తే ఉదయం):** రానున్న ఐదేళ్లలో రాష్ట్రంలోని 25 వేల గ్రామ సమైఖ్య సంఘాలకు కోటి రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలను



కోటీశ్వరులను చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఆదేశించారు. వనమహోత్సవం, మహిళాశక్తి, ప్రజాపాలన సహాయ కేంద్రాలు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, వ్యవసాయ సంబంధిత అంశాలు, ధరణి, ఉద్యోగుల బదిలీలు, గృహనిర్మాణం తదితర అంశాలపై నేడు జిల్లా కలెక్టర్లతో మిగతా.. 2లో

## జాతీయ రహదారుల నిర్మాణానికి పూర్తి సహకారం

- ఆర్ఆర్ఆర్‌కు సహకరించండి
- హైదరాబాద్, మన్నెగూడ రహదారి పనులను వెంటనే మొదలుపెట్టండి..
- ఎన్‌హెచ్‌ఏఐ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, (నమస్తే ఉదయం):** తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి తమ పూర్తి సహకారం ఉంటుం దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రహదారుల నిర్మాణానికి ఏవైనా ఆటంకాలు ఉంటే వాటిని తొలగిస్తామని స్పష్టం చేశారు. భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏ) ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆయన మిగతా.. 2లో



## భారత్‌ను మూడో అతిపెద్ద

# ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతా...

- పదేళ్లలో 40 వేల కి.మీ. రైల్వే లైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేశాం
- పదేళ్లలో జరిగిన అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమే
- ఆత్మవిశ్వాసంతో దేశం ముందుకు నడుస్తోంది
- మాస్కోలో ఎన్నారైల సదస్సులో ప్రధాని మోడీ

**మాస్కో,జూలై9(నమస్తే ఉదయం):** రాబోయే ఐదేళ్ల పదవీకాలంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మారుస్తామని ప్రధాని మోదీ అన్నారు. గత పదేళ్లలో భారత్ ఎంతగానో పురోభివృద్ధి సాధించిందని అననారు. ఇటీవలే మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశానని, మూడు రెట్ల వేగంతో పని చేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. మంగళవారం రష్యా రాజధాని మాస్కోలో ప్రవాస భారతీయులను మిగతా.. 2లో




## తెలంగాణ ప్రజలతో

# గ్యాప్ ఏర్పడింది

- ఎన్నికల్లో అదే కొంప ముంచింది
- మంత్రి కెటిఆర్ వ్యాఖ్య



**న్యూఢిల్లీ,జూలై9 (నమస్తే ఉదయం):** తెలంగాణ ప్రజలతో తమకు గ్యాప్ వచ్చిందని.. తమ వైఖరి మార్చుకోవాల్సి ఉందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. కవిత బెయిల్ విషయంపై న్యాయనిపుణులతో చర్చించేందుకు ఐదు రోజుల కిందట ఢిల్లీ వచ్చిన హరీష్ రావు, కేటీఆర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఆ తర్వాత కొంత మంది మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణతో పాటు ఏపీ రాజకీయాల గురించి కూడా తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పరాజయాలకు ప్రజలతో గ్యాప్ రావడమే కారణమని కేటీఆర్ అంగీకరించారు. ప్రజలది తప్పు అనడమంటే..తాము తప్పు చేస్తున్నట్లుగా అంగీకరించడమే నన్నారు. హైదారాబాద్‌లో అన్ని సీట్లు గెలిచామని గుర్తు చేశారు. అభివృద్ధిని తాము చెప్పుకోలేకపోయామన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చడం వల్ల ఓడిపోయామని చాలా మంది అంటున్నారని.. కానీ దానికి మిగతా.. 2లో




అమెరికాలో నలుగురు తెలుగువారి అరెస్టు.. వారిలో ఒకరు మహిళ

100 మందికిపైగా ఉద్యోగులతో అక్రమంగా కంపెనీల నిర్వహణ

# నకిలీ కంపెనీలు.. బలవంతపు చాకిరీ!

**అమెరికా,జూలై9(నమస్తే ఉదయం):** నకిలీ కంపెనీలు సృష్టించి, ఉద్యోగులతో బలవంతంగా పనిచేయిస్తున్నారనే ఆరోపణలపై ఓ మహిళ సహా నలుగురు తెలుగు వారిని అమెరికాలో పోలీసులు అరెస్టు చేశారు. టెక్సాస్‌లో వేర్వేరు చోట్ల దాదాపు వంద మందికిపైగా యువతీ యువకులను నియమించినట్లు గుర్తించారు. ప్రిన్స్‌టన్‌లోని కొలిన్ కౌంటీ ప్రాంతం గిన్స్‌బర్గ్ లేన్‌లోని ఓ ఇంట్లో పెద్దసంఖ్యలో యువతులు నివసిస్తున్నారని, అక్కడేవో అనుమానాస్పద కార్య కలాపాలు సాగుతున్నట్లు మిగతా.. 2లో

## శాస్త్రసాంకేతిక రంగాల్లో

# విప్లవాత్మక మార్పులు

- సాంకేతికతో పాటు సవాళ్లు వస్తున్నాయి
- సైన్స్ గ్రాడ్యుయేషన్ డేలో రాష్ట్రపతి ముర్ము

**భువనేశ్వర్,జూలై9(నమస్తే ఉదయం):** నూతన సాంకేతిక పరిణామాలు సమాజ అభ్యున్నతికి దోహదం చేస్తున్నాయని, అదే సమయంలో మానవాళికి కొత్త సవాళ్లను కూడా విసురుతున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. భువనేశ్వర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ 13వ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'శాస్త్రసాంకేతిక మిగతా.. 2లో







# వైభవంగా ఎల్లమ్మ కళ్యాణోత్సవం

- ప్రత్యేక అలంకరణలో అమ్మవారి దర్శనం
- పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు

**హైదరాబాద్,జూలై9(నమస్తే ఉదయం):** హైదరాబాద్ బల్కంపేట్ ఎల్లమ్మ కల్యాణం వైభవంగా జరిగింది. .అమ్మవారి కల్యాణానికి ఉదయం నుంచే భక్తులు భారీగా తరలివచ్చారు. ఎల్లమ్మ కల్యాణానికి ఆలయ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారి దర్శన మిచ్చారు. ప్రభుత్వం తరపున మంత్రులు కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్ పట్టువస్త్రాలు సమర్పించారు. మేయర్ గద్వాల విజయలక్ష్మి కూడా హాజరయ్యారు. ఎల్లమ్మ తల్లి దేవస్థానం అమ్మవారి గర్భాలయాన్ని ఆలయ అధికారులు ప్రత్యేకంగా అలకంరించారు. అమ్మవారి మూలవిరాట్ కు బంగారు చీరతో అలంకరణ చేశారు. ఎల్లమ్మ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవారికి 27 చీరలు,స్వామి వారికి 11 పంచెలతో రంగు రంగుల పూలతో అమ్మవారి ప్రధాన ఆలయం, పరిసరాలను తీర్చిదిద్దారు. అమ్మవారి మూలవిరాట్‌కు బంగారు చీరతో అలంకరణ చేశారు. ఆలయంలో ఎల్లమ్మ అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమచ్చారు. రంగురంగు పూలతో అమ్మవారి ప్రధాన ఆలయం, పరిసరాలను తీర్చిదిద్దారు సిబ్బంది. భక్తుల కోసం క్యూలైన్లు, ఎంట్రీ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచే ఆలయానికి భక్తులు క్యూ కట్టారు. లక్షల్లో భక్తులు వస్తారని అంచనా వేస్తున్నారు. మూడ్రోజుల కల్యాణ మహోత్సవంలో భాగంగా మొదటి రోజు పెళ్లి కల్యాణ మహోత్సవం జరిగింది. బుధవారం ఉదయం 5 గంటలకు నాదస్వర మంగళ వాయిద్యములు, అభిషేకం నిర్వహిస్తారు. దేవతాపూజలు, అగ్ని ప్రతిష్ఠ గణపతిహోమం, మహా శాంతి హోమం, బలిహరణం, పూర్ణాహుతి మిగతా.. 2లో

## కనకదుర్గమ్మ సేవలో

# మంత్రులు భట్టి, శ్రీధర్ బాబు

- స్వాగతం పలికి అమ్మవారి తీర్థప్రసాదాలు అందచేత

**విజయవాడ,జూలై9(నమస్తే ఉదయం):** ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు మంగళవారం దర్శించుకున్నారు. వేదపండితులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి



ప్రత్యేక పూజలు చేయించిన తర్వాత ఆశీర్వచనం చేశారు. అనంతరం అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు. సోమవారం మంగళగిరిలో నిర్వహించిన వైఎస్సార్ 75వ జయంతి సభలో తెలంగాణ మంత్రులు భట్టి విక్ర మార్క, శ్రీధర్‌బాబు పాల్గొన్న విషయం తెలిసిందే. దర్శనానంతరం భట్టి మాట్లా డుతూ 'ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ఇందిరమ్మ రాజ్యం, ప్రజాప్రభుత్వ పాలనలో సుభిక్షంగా, సురక్షితంగా ఉండాలని అమ్మ వారిని మొక్కుకున్నాను.ప్రపంచంతో పోటీపడి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా చూడాలని అమ్మవారిని వేడుకున్నాను. ప్రపంచంలోని తెలుగు ప్రజలం దరూ సుఖ సంతోషాలతో చల్లగా ఉండేవిధంగా దీవించాలని అమ్మవారిని కోరాను.

## బిఆర్ఎస్ చేస్తే సంసారం...

# మేం చేస్తే వ్యభిచారమా?

- మరో 25 మంది ఎమ్మెల్యేల చేరిక ఖాయం: విప్ బీర్ల

**హైదరాబాద్,జూలై 9 (నమస్తే ఉదయం):** బీఆర్ఎస్ నుంచి మరో 25 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లోకి వస్తారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే బీఆర్ఎస్ఎల్పీ కాంగ్రెస్‌లో విలీనం అవుతుందని చెప్పారు. అప్పుడు ఇక ఫిరా యింపుల గొడవ ఉండదని అన్నారు. బీఆర్ఎస్ చేస్తే సంసారం, తాము చేస్తే వ్యభిచారమా అని ప్రశ్నించారు. తాము చేసేది ఫిరాయింపులు కాదన్నారు. రేవంత్ పాలన నచ్చి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తున్నారని మిగతా.. 2లో



# జాతీయ రహదారుల నిర్మాణానికి పూర్తి సహకారం

(మొదటిపేజీ తరువాయి..)

నివాసంలో మంగళ వారం సమావేశమయ్యారు.

సమావేశంలో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎన్ హెచ్ఏఐ ప్రాజెక్ట్స్ మెంబర్ అనిల్ చౌదరి, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రటరీ దాసరి హరి చందన, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్‌హెచ్ఏఐ చేపడుతున్న రహదారుల నిర్మాణంలో భూ సేకరణతో పాటు తలెత్తున్న పలు ఇబ్బం దులను అధికారులు ముఖ్యమంత్రికి వివరిం చారు.

స్పందించిన ముఖ్యమంత్రి ఆయా సమ స్యల పరిష్కారానికి బుధవారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. రహదారులు నిర్మాణం జరిగే జిల్లాల కలెక్టర్లు, అటవీ శాఖ అధికారులు భేటీలో పాల్గొంటారని, ఆయా సమస్యలపై చర్చించి అక్కడే సమస్యలను పరిష్కరించుకుందామని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు.

### ఆ పనులు మొదలుపెట్టండి..

హైదరాబాద్, మన్నెగూడ రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సూచించారు. కాంట్రాక్టు సంస్థ తో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారి విస్తరణ పనులు వెంటనే మొదలు పెట్టాలని వారికి సూచించారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలన్నారు.

హైదరాబాద్–విజయవాడ మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే మంజూరు కోసం ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలను ముఖ్యమంత్రి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణానికి సహకరించాలని ముఖ్యమంత్రి ఎన్ హెచ్ ఏఐ అధికారులను కోరారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన భారత్ మాల పథకంలో ఆర్ఆర్ఆర్ ను చేపట్టాలని ప్రధానమంత్రి మోదీకి ఇటీవల విజ్ఞప్తి చేసిన విషయాన్ని వారికి గుర్తు చేశారు.

ఔటర్ రింగ్ రోడ్, రీజనల్ రింగ్ రోడ్ మధ్యలో 12 రేడియల్ రోడ్లు వస్తాయని సీఎం తెలిపారు. వాటి మధ్య పలు క్లస్టర్లు, శాటిలైట్ టౌన్ షిప్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణకు తీర ప్రాంతం లేనందున డ్రై పోర్ట్ ఏర్పాటు చేయనున్నామని, ఇందుకోసం బందర్ పోర్టును అనుసంధా నించేలా హై స్పీడ్ ఎక్స్ ప్రెస్ వే నిర్మాణం చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ –కల్వకుర్తి జాతీయ రహదారి పనులు మొదలు పెట్టాలన్నారు. వ్యూహాత్మకంగా కీలకమైన ఈ రహదారితో తిరు పతికి 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని సీఎం వివరించారు. మహారాష్ట్ర, కర్ణాటక తో పాటు హైదరాబాద్ నుంచి తిరుపతికి వెళ్లే వారికి సౌకర్యంగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో రహదారుల నిర్మాణం పైన ప్రతి వారం తనకు నివేదిక ఇవ్వాలని సీఎంవో కార్యదర్శి షానవాజ్ ఖాసీం ను ముఖ్యమంత్రి ఆదేశించారు.

### ఎన్‌హెచ్ఏఐ లేవనెత్తిన అంశాలు

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా లేవనెత్తిన అంశాలు..

1.మంచిర్యాల–వరంగల్–ఖమ్మం–విజయవాడ (ఎన్ హెచ్ 163జీ) కారిడార్ నిర్మాణానికి భూముల అప్పగింత

2. ఆర్మూర్–జగిత్యాల– మంచిర్యాల ( ఎన్ హెచ్ 63 ) భూ సేకరణకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం

3. వరంగల్– కరీంనగర్ (ఎన్ హెచ్ 563 ) రహదారి నిర్మాణానికి చెరువు మట్టి ,ఫ్లై యాష్ సేకరణ

4. ఎన్‌హెచ్ 44తో కాళ్లకల్–గుండ్లపోచంపల్లి రహదారి ఆరు వరుసల విస్తరణకు భూ సేకరణ

5.జాతీయ రహదారుల నిర్మాణంలో విద్యుత్ సంస్థలతో తలెత్తున్న సమస్యల పరిష్కారం

6.ఖమ్మం– దేవరపల్లి, ఖమ్మం– కోదాడ రహదారుల నిర్మాణంలో పోలీస్ భద్రత ఏర్పాటు

# 25 వేల గ్రామ సమైఖ్య సంఘాలకు కోటి సాయం

మొదటిపేజీ తరువాయి..

సి.ఎస్ శాంతి కుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్రంలో ప్రస్తుత సీజన్ లో 20.02 కోట్ల మొక్కలు నాటెందుకు లక్ష్యంగా నిర్ణయించామని, దీనిలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికే వరంగల్ లో వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. రాష్ట్రంలో సరిపడ మొక్కలు అందుబాటులో ఉన్నాయని, ఇటీవలి కాలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున జిల్లాల వారీగా కేటాయించిన లక్ష్యాల మేరకు నాణ్యమైన మొక్కలను నాటేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి స్పష్టం చేశారు. నాటిన ప్రతీ మొక్క ను జియోటాగింగ్ చేయడంతో పాటు వాటి మనుగడకు చర్యలు చేపట్టాలని అన్నారు. గ్రామాల్లో 100 శాతం ఖాళీ స్థలాలు కవర్ అయ్యే విధంగా మొక్కలు నాటేందుకు జిల్లాలోని సీనియర్ అధికారులు దత్తత తీసుకోవాలని సూచించారు. ఎలాంటేషన్ సైట్లను జిల్లా అధికారులు, క్షేత్ర స్థాయి అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలన్నారు. రాష్ట్రంలోని 25 వేల గ్రామ సమైఖ్య సంఘాలకు కోటి రూపాయల ఆర్థిక సహాయం రాష్ట్రంలో రానున్న ఐదేళ్లలో రాష్ట్రంలోని 25 వేల గ్రామ సమైఖ్య సంఘాలకు కోటి రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయడం ద్వారా రాష్ట్రంలోని స్వయం సహాయక మహిళలను కోటీశ్వరులను చేయాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూపొందించిన కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. స్వయం సహాయక బృందాలలో ఇప్పటికీ చేరని మహిళలందందరినీ చేర్పించాలని, రానున్న ఐదేళ్లలో స్వయం సహాయక మహిళలను కోటీశ్వరులు చేయాలన్న లక్ష్య సాధనకు త్వరలోనే ఒక విధాన నిర్ణయం పత్రాన్ని విడుదల చేయనున్నట్టు సి.ఎస్ తెలిపారు. మహిళా సంఘాల ద్వారా పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్‌ల తయారీ పనులను సకాలంలో పూర్తి చేసి ప్రశంసలు అందుకున్నారని అభినందించారు. రెండో సెట్ యూనిఫామ్ ల పనులను కూడా త్వరలోనే పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని జిల్లాల్లో ఇందిరా క్యాంటీన్‌ల ఏర్పాటు ను త్వరితగతిన ప్రారంభమయ్యేలా చొరవ చూపించాలి. ఇంకా అసంపూర్తిగా గా ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను రెండు వారాల్లో పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. గత సంవత్సరం, ఈ నాటికి, 44 లక్షల ఎకరాల్లో నాట్లు పడగా ప్రస్తుత వానా కాలం సీజన్ లో ఇప్పటికే 50 లక్షల ఎకరాల్లో వరి నాట్లు వేశారని అన్నారు. అన్ని మండలాల్లో సరిపడా యూరియా, ఇతర ఎరువులు అందుబాటులో ఉన్నాయని, వాటి పంపిణీని జిల్లా

కలెక్టర్లు ప్రతీ రోజూ పర్యవేక్షించాలని సి.ఎస్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 9 ఉమ్మడి జిల్లాల్లో రైతు భరోసా సదస్సులను నిర్వహిస్తున్నామని, ఈ సదస్సులకు ఆయా జిల్లాలోని రైతులు, రైతు ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత వర్షాకాల సీజన్‌లో అతిసార, డెంగ్యూ, మలేరియా, చికన్ గున్యా లాంటి వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు సురక్షిత మార్గాలపై ప్రజలను చైతన్య పర్చడంతోపాటు, ఫాగింగ్, యాంటీ లార్వా ఆపరేషన్, ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. ఇప్పటికీ, ఈ వ్యాధుల ఆనవాలు కన్పించిన జిల్లాల్లో మరింత అప్రమత్తతో ఉండాలన్నారు. అన్ని జిల్లా కేంద్రాలలో 24 / 7 పనిచేసే హెల్ప్ లైన్లను ఏర్పాటు చేయడంతో పాటు రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లను ఏర్పాటు చేయాలన్నారు.

రాష్ట్రంలో భూ సంబంధిత వివాదాలకు సంబంధించి అందిన ధరణి ఫిర్యాదుల పరిష్కారానికి మరింత శ్రద్ధ చూపించాలని జిల్లా కలెక్టర్లను సి.ఎస్ శాంతి కుమారి ఆదేశించారు. ఇప్పటికే, గత రెండున్నర యేళ్లుగా 57 వేల దరఖాస్తులకు పైగా జిల్లాల్లో పరిష్కారించారని, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులన్నింటినీ పరిష్కరించ డానికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారంలో గణనీయమైన పురోగతి ఉందని ప్రశంసించారు. మిగిలినవి రాబోయే 10 రోజుల్లో పరిష్కరించాలన్నారు. ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా మరింత సమర్థవంతమైన సేవలను ప్రజలకు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాల న్నారు. ఉద్యోగుల బదిలీల ప్రక్రియను ఈనెల 20 వ తేదీ లోగా ఎట్టిపరిస్థితిలోనూ పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. ఇప్పటికే, శాఖల వారీగా ఖాళీల వివరాలను ప్రకటించడం జరిగిందని, సంబంధిత ఫారాలను పొందిన అనంతరం ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం బదిలీల ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని తెలియచేసారు. రాష్ట్రంలో దాదాపు 49 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినందున, ఒక్కో పాఠశాల ఏర్పాటుకు కనీసం 20 ఎకరాల ప్రభుత్వ భూమిని వెంటనే సేకరించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై సమీక్షిస్తూ, కేంద్ర గ్రాంటును వెంటనే పొందేందుకు గాను ఇప్పటికే పూర్తయి, ఇళ్లను పొందిన లబ్ధిదారుల వివరాలను అప్‌లోడ్ చేయాలన్నారు. సమీక్షలో రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, అటవీ శాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీమ్, ప్రణాళికశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, పీసీసీఎఫ్ ఆర్.ఎం.డోబ్రియాల్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు, పంచాయత్ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి డి.ఎస్.లోకేష్ కుమార్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్, సెర్ప్ సిఈఓ దివ్య, మున్సిపల్ శాఖ డైరెక్టర్ గౌతమ్, లా సెక్రటరీ తిరుపతి తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ క్రింది అంశాల వారీగా సి.ఎస్. సమీక్షా సమావేశం నిర్వహించారు.

# భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతా...

మొదటిపేజీ తరువాయి..

ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఇక్కడికి తాను ఒక్కడినే రాలేదని, 140 కోట్ల మంది భారతీయుల ప్రేమను వెంట తీసుకొని వచ్చానని వ్యాఖ్యానించారు. పదేళ్లలో జరిగిన అభివృద్ధి జస్ట్ ట్రైలర్ మాత్రమే అన్నారు దేశం మారుతోందని ప్రపంచమంతా గర్విస్తోందన్నారు.విదేశాల్లో ఉంటున్న భారతీయులు దేశాన్ని చూసి గర్విస్తున్నారని చెప్పారు. మహిళలను లక్షాధికారులను చేస్తున్నామన్నారు. భారత్‌లో పేదల కోసం 3 కోట్ల ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. భారత్ జీ20 సదస్సును సమర్థవంతంగా నిర్వహించిందన్నారు. కోవిడ్ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొన్నామని చెప్పారు. భారత్ ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థగా మార్చామన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద హెల్త్ ఇన్సురెన్స్ స్కీంను అమలు చేస్తున్నామని తెలిపారు. 2024కు ముందు దేశం నిరాశతో ఉండేది.. ఇపుడు ఆత్మవిశ్వాసంతో నిండి ఉందన్నారు.

డిజిటల్ పేమెంట్స్ తో కొత్త రికార్డులు సృష్టిస్తున్నామని చెప్పారు మోదీ. ప్రపంచంలోనే ఎత్తైన ప్రదేశంలో రైల్వే బ్రిడ్జి నిర్మించామని.. పదేళ్లలో 40 వేల కి.మీ. రైల్వే లైన్లను ఎలక్ట్రిఫికేషన్ చేశామని, ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో140 కోట్ల మంది భారతీయుల పాత్ర ఉందన్నారు. టీ20 వరల్డ్ కప్ గెలిచి దేశం సంబురాలు చేసుకుంది.. చివరి వరకు టీమిండియా పోరాడింది. ఓటమి ఒప్పుకోని వారినే విజయం వరిస్తుందన్నారు. భారత్ రష్యా మధ్య సంబంధాలు ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటా యన్నారు. 10 సంవత్సరాలలో సెమీకండక్టర్ల నుంచి ఎలక్ట్రానిక్ తయారీ, గ్రీన్ హైడ్రోజన్ నుంచి ఎలక్ట్రిక్ వాహనాల వరకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల వరకు మరింత వేగంగా అభివృద్ధి చెందబోతున్నామని చెప్పారు. సవాళ్లను స్వీకరంచడంలో భారత్ ముందంజలో ఉంటుందన్నారు. ఏ దేశానికి సాధ్యం కాని విధంగా చంద్రయాన్ ప్రయోగం చేశాం. చంద్రుని దక్షిణ ధ్రువంపై అడుగుపెట్టిన తొలి దేశంగా గుర్తింపు పొందాం. డిజిటల్ లావాదేవీల్లో ప్రపంచంలోనే నంబర్‌వన్‌గా ఉన్నాం. స్టార్టప్‌ల్లో ప్రపంచంలోనే మూడో స్థానానికి చేరుకున్నాం. 2014లో వందల్లో ఉన్న స్టార్టప్‌లు నేడు లక్షల్లోకి చేరాయి. భారత్ రికార్డు స్థాయిలో పేటెంట్లను సాధిస్తోంది. ప్రపంచంలో అతిపెద్ద ఆరోగ్యబీమా వ్యవస్థ భారత్‌లో ఉంది. భారత్‌ను ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా నిలబెడతాను. మన ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోనే పటిష్ఠమైంది అని వివిధ రంగాల్లో భారత్ సాధిస్తోన్న విజయాలను ప్రస్తావించారు. భారత్ ఘనతను ప్రపంచం గుర్తించకతప్పని పరిస్థితి తెచ్చామని వ్యాఖ్యానించారు. భారత యువతే దేశ నిజమైన ఆస్తి అని, ఆత్మవిశ్వాసం దేశానికి అతిపెద్ద ఆయుధమని అన్నారు. ఉక్రెయిన్–రష్యా యుద్ధం వేళ.. భారత విద్యార్థులు చిక్కుకుపోతే, వారిని కాపాడటంలో పుతిన్ సహకరించారని మోదీ గుర్తుచేశారు. ఈసందర్భంగా ఆయనతో పాటు రష్యా ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. భారత్–రష్యా నమ్మకమైన మిత్రులు. పరస్పర విశ్వాసం, గౌరవం ఆధారంగా ఈ స్నేహం కొనసాగుతోంది. రష్యాలో చలికాలంలో ఉష్ణోగ్రతలు మైనస్‌ల్లోకి పడిపోయినా, మన బంధం మాత్రం ఎప్పుడూ ప్లస్‌లోనే ఉంటుంది. మన స్నేహాన్ని ఆహ్లాదంగా ఉంచుతుంది. ఇప్పటివరకు నేను ఆరుసార్లు రష్యాలో పర్యటించాను. పుతిన్‌తో 17 సార్లు భేటీ అయ్యాను అని తెలిపారు. ఇకపోతే మోదీ, పుతిన్ 22వ భారత్–రష్యా వార్షిక సదస్సులో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షి సంబంధాలు, వాణిజ్యం, ఇంధన, రక్షణ రంగాల్లో సహకారానికి ఉన్న అవకాశాలపై చర్చలు జరపనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం రష్యాకి చేరుకున్నారు. రష్యా రాజధాని మాస్కోలో ప్రధాని విమానం ల్యాండ్ కాగానే అక్కడి అధికారులు మోదీకి రెడ్ కార్పెట్ వేసి సాదర స్వాగతం తెలిపారు. దాండియా, గర్బా నృత్యాలతో రష్యా అధికారులు ఆయనకు వెల్‌కం చెప్పారు. ఈ పర్యటనలో భారత్, రష్యాల మధ్య పలు ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది. ఈ సమావేశం ప్రభావం ప్రపంచవ్యాప్తంగా ఉండే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నుండి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో పాటు జెలెన్స్కీ నుండి నాటో వరకు ప్రతి ఒక్కరూ ఈ సమావేశంపై దృష్టి పెట్టారు. 2025 నాటికి భారత్, రష్యాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. రష్యా 2025 నాటికి 50 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టనుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య పలు అంశాలపై చర్చలు జరగనున్నట్లు తెలుస్తోంది. వాటిలో ప్రధానంగా ఫైటర్ జెట్ –57పై ఒప్పందం. భారతదేశంలో యాంటీ ట్యాంక్ షెల్స్‌ను తయారీ పరిశ్రమకు సంబంధించి ఒప్పందం చేసుకునే అవకాశం ఉంది. మ్యాంగో ఆర్మర్–పియర్సింగ్ ట్యాంక్ రౌండ్ ఫ్యాక్టరీ డీల్, సైనిక లాజిస్టిక్స్ ఒప్పందంపై చర్చ, ప్రాంతీయ, ప్రపంచ భద్రతకు ప్రాధాన్యత, ఉక్రెయిన్–రష్యా యుద్ధంపై చర్చ, రక్షణ, చమురు, గ్యాస్‌కు సంబంధించిన అంశాలపై ఇద్దరు నేతలు చర్చించనున్నారు.

# బిఆర్ఎస్ చేస్తే సంసారం... మేం చేస్తే వ్యభిచారమా?

మొదటిపేజీ తరువాయి..

తేల్చిచెప్పారు. తాము ప్రలోభాలు పెట్టి ఎమ్మెల్సీలను తీసుకోవడం లేదని స్పష్టం చేశారు. మంగళవారం సీఎల్పీ మీడియా సెంటర్‌లో బీర్ల ఐలయ్య మీడియాతో మాట్లాడుతూ.. గల్లీలో మొహం చెల్లక ఢిల్లీకి వెళ్లి బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతు న్నారని మండిపడ్డారు. మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్‌లకు ఢిల్లీలో ఏం పని అని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీకి ఢిల్లీలో ఏం పని ఉందని కేటీఆర్, హరీష్ వెళ్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌పై మాట్లాడే నైతిక విలువలు బీఆర్ఎస్ పార్టీకి లేవని అన్నారు. గడీల పాలన చేసినందుకే గడీలు బద్దలుగొట్టి ప్రజాపాలన తెచ్చామని అన్నారు. కేటీఆర్, హరీష్, సురేష్ రెడ్డిలకు బుద్ధి లేదని విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ బస్సు యాత్ర పెట్టి కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పనులను ఊరూరా చెప్పాలన్నారు. బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేసేందుకే కేటీఆర్, హరీష్ ఢిల్లీకి వెళ్లారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీలో మిగిలేది నలుగురేనని.. మిగిలిన నలుగురు బీఆర్ఎస్ పాడే మోస్తారని బీర్ల ఐలయ్య సెటైర్లు గుప్పించారు.


# వైభవంగా ఎల్లమ్మ కళ్యాణోత్సవం

మొదటిపేజీ తరువాయి..

ఉంటాయి. అలాగే రాత్రి ఆరు గంటల నుంచి అమ్మవారి రథోత్సవం జరుగనుంది. దీంతో కళ్యాణ ఉత్సవాలు ముగుస్తాయి. ఉత్సవాలకు వచ్చే భక్తులకు పార్కింగ్ ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశారు.

### ఎల్లమ్మ కళ్యాణోత్సవంలో ప్రోటోకాల్ రగడ

నగరంలోని బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం మంగళవారం ఉదయం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ కళ్యాణంను చూడటానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలి వచ్చారు. ఇక్కడి వరకూ అంతా బాగానే ఉంది కానీ.. ప్రొటోకాల్ రగడ నెలకొంది. పట్టు వస్త్రాలు సమర్పించడానికి



వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులను ఎవరూ పట్టించుకోలేదు. దీంతో పొన్నం తీవ్ర అసహనానికి లోనయ్యారు. ఈ ప్రొటోకాల్ వివాదంతో మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు, మేయర్ గద్వాల విజయ లక్ష్మి అలకబూనారు..! అసహనంతో ఆలయం బయటే కూర్చుని ఒకింత నిరసన తెలిపినట్లు చేశారు. ఈ క్రమంలోనే తోపులాట కూడా జరిగింది. దీంతో మేయర్‌కు గాయాలయ్యాయి కూడా. కనీసం ప్రొటోకాల్ ప్రకటించడానికి మీకొచ్చిన ఇబ్బందేంటి..? అని ఆలయ అధికారులను మంత్రి ప్రశ్నించారు. చివరికి అధికారులు రంగంలోకి దిగి ఒకటికి రెండుసార్లు నచ్చచెప్పడంతో మంత్రి, మేయర్ అలక వీడారు. అనంతరం కళ్యాణోత్సవంలో పొన్నం, విజయలక్ష్మి పాల్గొన్నారు. ఇదిలా ఉంటే.. తెలంగాణ ప్రభుత్వం తరఫున అమ్మవార్లకు అటవీ, దేవాదాయశాఖ మంత్రి





కొండా సురేఖ దర్శించుకుని పట్టువస్త్రాలు సమర్పించారు. కళ్యాణ మహోత్సవంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. భారీ సంఖ్యలో భక్తులు వస్తుండడంతో ఆలయ అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. ఆలయం చుట్టుపక్కల ప్రధాన రహదారులు మూసివేశారు. అంతా ఓకేగానీ ప్రొటోకల్ విషయంలో మాత్రం రగడ నెలకొంది.

# కేసీఆర్... ముందుంది ముసళ్ల పండగ

మొదటిపేజీ తరువాయి..

దొంగలు గూడుపుఠాని చేస్తున్నారు. కోచింగ్ సెంటర్ల మాఫియా పరీక్షలు వాయిదా వేయించాలని చూస్తోంది. వాళ్ల ధనదాహం కోసం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. ఉద్యోగాలు ఇవ్వాలని మా ప్రభుత్వం ధైర్యం చేస్తుంది. ఎప్పుడు పార్టీ బలహీనపడితే, అప్పుడు కేసీఆర్ విద్యార్థులను ముందుకు తీసుకొస్తారు. విద్యార్థుల శవాలతో రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారు. హరీష్, కేటీఆర్‌కు సవాల్ విసురుతున్నా... పరీక్షల వాయిదా కోసం మీరు ఆమరణ దీక్షకు కూర్చోండి. పరీక్షలు వాయిదా వేసేవరకు ఆర్ట్స్ కాలేజ్ ముందు ఆమరణ దీక్ష చేయండి. పేదోళ్ల పిల్లల్ని రెచ్చగొట్టుడు కాదు. మీ వాదన నిజమైతే వాళ్ల పక్షాన మీరు దీక్షకు దిగండి. మా ప్రభుత్వంలో నష్టం జరుగుతుందని నిజంగా మీరు అనుకుంటే... బిల్లా రంగాలు ఆమరణ నిరాహార దీక్షకు దిగండి. పరీక్షలు వాయిదా వేస్తే ప్రభుత్వానికి నష్టం లేదు..నిరుద్యోగులు నష్టపోకూడదనేదే ప్రభుత్వ ఆలోచన. కేసీఆర్ కు బీఆరెస్ కు పుట్టగతులు ఉండవనే కుట్రలు చేస్తున్నారు.

ఇవాళ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్య సదుపాయాలపై సమీక్ష నిర్వహించాం. బీమా, నెట్టెం పాడు, కోయిల్ సాగర్, ఆర్డీఎస్, పాలమూరు, రంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించాం.

నేను కార్యకర్తల్లో ఒక కార్యకర్తను. అందుకే ముఖ్య నాయకులను కలవాలని ఇక్కడికి వచ్చా. మిమ్మల్ని కలిస్తే నాకు వెయ్యేనుగుల బలం వస్తుంది. ఈ ప్రభుత్వం మీది. మీ సూచనలు, సలహాలు ప్రభుత్వం పాటిస్తుంది. నాయకుల ఎన్నికలు ముగిశాయి. మీ కోసం కష్టపడే స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి.

ఇప్పటి వరకు మీరు నాయకుల కోసం కష్టపడ్డారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. ఆ ఎన్నికల్లో నాయకులు మీ కోసం కష్టపడి మిమ్మల్ని గెలిపిస్తారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకే నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని నాయకులకు ఆదేశించా.

పీసీసీ అధ్యక్షుడిగా మూడేళ్లు పూర్తి చేసుకున్నా. నాకు అండగా నిలబడ్డ ప్రతీ కార్యకర్తకు కృతజ్ఞతలు అంటూ సీఎం రేవంత్ ప్రసంగాన్ని ముగించారు.

## మహిళలకు హామీలిచ్చి

# మోసం చేస్తారా..

మొదటిపేజీ తరువాయి..

వారికి రూ.20 వేల బాకీ ఉందని తెలిపారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్ ఎప్పటి నుంచి ఇస్తారని ప్రశ్నించారు.

'కల్యాణలక్ష్మి కింద రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తామన్నారు.. ఇవ్వలేదు. మహిళలకు ఉచిత ప్రయాణం ఇచ్చి.. బస్సులు తగ్గించారు. తెలంగాణ ఆడబిడ్డల తరఫున ప్రశ్నించే బాధ్యత మేం తీసుకున్నాం. హామీల అమలు కోసం సీఎంపై ఒత్తిడి తెస్తాం. కర్ణాటకలో కూడా హామీలు అమలు చేయట్లేదు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ విధిస్తున్నారు. రాహుల్ గాంధీ పర్యటనల కోసం పన్నులు ఉపయోగిస్తున్నారు. హామీలు ఎప్పటి నుంచి అమలు చేస్తారని ప్రశ్నిస్తున్నా. పథకాల పేరుతో తెచ్చిన అప్పులు ఏం చేస్తున్నారు? మహిళలపై సీఎంకు గౌరవం ఉంటే బెల్ట్ షాపులు మూయించాలి. రాష్ట్రం ఏర్పాటై పదేళ్లయినా కొత్త రేషన్‌కార్డులు ఇవ్వలేదు. దీంతో మహిళలు గ్యాస్ కనెక్షన్లు తీసుకోలేకపోతున్నారు. కొత్త రేషన్ కార్డులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏంటని, తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రధాని మోదీ 5 కిలోల బియ్యం ఉచితంగా ఇస్తున్నారని కిషన్‌రెడ్డి తెలిపారు.

# శాస్త్రసాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు

మొదటిపేజీ తరువాయి..

రంగాల్లో ప్రస్తుతం విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. సైన్స్ వల్ల ఎన్ని ప్రయోజనాలున్నాయో, అంతే స్థాయిలో దుష్ప్రభావాలు కూడా ఉన్నాయి. కొత్త సాంకేతికత వల్ల సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది. అదే సమయంలో మానవాళికి అది సరికొత్త సవాళ్లను విసురుతుంది. ఉదాహరణకు క్రిస్పార్–క్యాస్9 సాంకేతికత వల్ల మానవుల జన్యువులల్లో మార్పులు చేయడం చాలా సులభమైంది. ఎన్నో రకాల వ్యాధులను నయం చేసేందుకు సహకరించింది. అయితే, ఈ సాంకేతికత సామాజికంగా ఎన్నో రకాల సమస్యలు సృష్టించింది. అంతేకాకుండా ఇటీవల బాగా ప్రాచుర్యం పొందిన కృత్రిమమేధ వల్ల డీప్ ఫేక్ సమస్య ఎదురైంది. సాంకేతికతను సక్రమ మార్గంలో ఉపయోగించకపోతే ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయో ఊహించలేం' అని ద్రౌపది ముర్ము అన్నారు. సైన్స్ హేతుబద్ధతకు సంప్రదాయ విలువలను జోడిస్తూ ఎన్ఐఎస్ఈఆర్ ముందుకు వెళ్తుండటం సంతోషంగా ఉందని వ్యాఖ్యానించారు. తమ వృత్తిలో ఉన్నత శిఖరాలను అధిరోహించడమే కాకుండా, సమాజసేవ చేయాలని విద్యార్థులకు ఆమె సూచించారు. 'జాతిపిత మహాత్మాగాంధీ ఏడు సామాజిక రుగ్మతలు ఉంటాయని విశ్వసించేవారు. అందులో 'దయలేని సైన్స్' కూడా ఒకటి. జాలి, దయ, మానవత్వం గురించి ఆలోచించకుండా సైన్స్‌ని ప్రచారం చేయడం మహా పాపం. ప్రతి ఒక్కరూ దీనిని గుర్తుంచుకోవాలి' అని హితవు పలికారు. శాస్త్రపరిజ్ఞానంపై పరిశోధనలు చేసేందుకు చాలా ఓర్పు సహనం అవసరమని, ఫలితం రాబట్టేందుకు చాలా కాలం వేచి చూడాల్సి రావొచ్చని ముర్ము అన్నారు. అందువల్ల ఎప్పుడూ నిరుత్సాహ పడకుండా లక్ష్యం దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# నకిలీ కంపెనీలు.. బలవంతపు చాకిరీ!

మొదటిపేజీ తరువాయి..

ఫిర్యాదులు వచ్చాయి. దీంతో సంతోష్ కట్కూరి(31)కి చెందిన ఆ ఇంటిని గత మార్చి 13న పోలీసులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయనకు చెందిన పలు ప్రోగ్రామింగ్ షెల్ కంపెనీల్లో 15మంది యువతులతో సంతోష్ భార్య ద్వారకా గుండా(31) పనిచేయిస్తున్నట్లు గుర్తించారు. మానవ అక్రమ రవాణాకు కేంద్రంగా భావిస్తున్న ఆ ఇంట్లో ఎలాంటి సామగ్రి లేదని, కేవలం కంప్యూటర్లు, దుప్పట్లు మాత్రమే ఉన్నాయని, యువతులంతా అక్కడి గదుల్లో నేలపైనే నిద్రిస్తున్నారని అధికారులు వెల్లడించారు. విచారణలో ప్రిన్స్‌టన్, మెలిస్సా, మెక్ కిన్నే ప్రాంతాల్లోనూ షెల్ కంపెనీలు నెలకొల్పి 100 మందికిపైగా ఉద్యోగులతో ఇదేవిధంగా చాకిరీ చేయిస్తున్నట్లు నిర్ధారించారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడ్డారన్న నేరారోపణలపై సంతోష్, ద్వారకతో పాటు వారికి సహకరించిన చందన్ దేశిరెడ్డి(24), అనిల్ మాలె (37)ను పోలీసులు అరెస్టు చేశారు.

## తెలంగాణ ప్రజలతో

# గ్యాప్ ఏర్పడింది

మొదటిపేజీ తరువాయి..

ఆధారం లేదని కేటీఆర్ అన్నారు. మాకు అహంకారం ఉందని కృత్రిమంగా సృష్టించారని కేటీఆర్ ఆరోపించారు. ఆత్మవిశ్వాసం, అహంకారానికి తేడా తెలియదని.. అభివృద్ధిలో మాతో పోటీ పడలేని వారే అహంకారం అని ప్రచారం చేశారని అన్నారు.ఏపీ రాజకీయాలపైనా కేటీఆర్ స్పందించారు. ఎన్నికలకు ముందు జగన్ గెలుస్తారని తమకు సమాచారం ఉందని పదే పదే కేటీఆర్, కేసీఆర్ చెప్పేవారు. ఈ అంశంపై మీడియా ప్రతినిధులతో భిన్నంగా స్పందించారు. పేదలకు పెద్ద ఎత్తున పథకాలు ఇచ్చినా జగన్ ఓడిపోవడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. అయినా 40 శాతం ఓట్లు సాధించడం మాములు విషయం కాదని.. పవన్ విడిగా పోటీ చేసి ఉంటే ఫలితాలు మరో విధంగా ఉండేవన్నారు. ప్రతిరోజూ జనంలోకి వెళ్ళే ధర్మవరం కేతిరెడ్డి ఓడిపోవడం కూడా ఆశ్చర్యం కలిగించిందన్నారు. జగన్ ను ఓడించేందుకు షర్మిల ను ఒక వస్తువులా ఉపయోగించారని .. అంతకు మించి షర్మిలకు బలం ఏమీ లేదన్నారు. హరీష్ రావు కూడా మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు.

ఫిరాయింపుల వల్ల మాకు లాభం జరగలేదని.. మా పార్టీలు చేరిన వాళ్ళల్లో పది మంది ఓడిపోయారని గుర్తు చేసుకున్నారు. సుప్రీం తీర్పు ప్రకారం మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలనన్నారు. తెలంగాణలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బి.ఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. ప్రజలు ప్రస్తుతం ప్రభుత్వానికి గత ప్రభుత్వానికి వ్యత్యాసం చూస్తున్నారని.. రేవంత్ రెడ్డికి పాలన పై పట్టు రాలేదు..పాలన వదిలేసి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు మా చేతుల్లో అన్నారంటే అది వారి చేతగాని తనం అన్నట్టేనని స్పష్టం చేశారు.

# భావితరాలకు స్వచ్ఛమైన గాలి అందించడం కోసం మొక్కలు నాటాలి

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**శంషాబాద్, జూలై 9(నమస్తే ఉదయం):** వాతావరణ పరిరక్షణ కోసం స్వచ్ఛమైన గాలి కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించడానికి ముందుకు రావాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్ పట్టణంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

పిలుపునిచ్చారు. శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు ప్రముఖ్ వెంచర్ లో వన మనోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు. మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలను నాటారు. మొక్కలను నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ఆయన సూచించారు. వాడవాడలో గ్రామ గ్రామాన మొక్కలు విరివిగా పెరిగితేనే మనుషులకు స్వచ్ఛమైన ప్రాణవాయువు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి. కమిషనర్ సుమన్ రావు. మున్సిపల్ టిఆర్ఎస్ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్. 11వ వార్డు కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్. కౌన్సిలర్లు పెదిరిపాటి రాణి. మేకల వెంకటేష్ ముదిరాజ్. వై. కుమార్. శానిటేషన్ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య. కో ఆప్షన్ నెంబర్ కవితా ప్రసాద్. స్థానిక నాయకులు నీరటి రాజు ముదిరాజ్. పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్ . కొనమోల్ల శ్రీనివాస్. దేవరంపల్లి బుచ్చిరెడ్డి. రఫిక్ ఖాద్రి. పగుడాల శ్రీనివాస్ గౌడ్. బక్క శ్రీకాంత్. రాచమల్ల నరసింహ, అశోక్ గౌడ్. రాచమల్ల విశ్వనాథం. దొడ్డే పెంటయ్య. దర్శన్. మున్సిపల్ సిబ్బంది దుర్గ, బాబు ముదిరాజ్. నరసింహ. సాయినాథ్. తదితరులు పాల్గొన్నారు.

# 3 వేల మంది విద్యార్థులకు ఒక్క సౌచాలయం కూడా లేదు.

**గద్వాల,జూలై9 (నమస్తే ఉదయం):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 3000 మంది విద్యార్థులకు ఒక్క సౌచాలయం కూడా లేకపోవడం సిగ్గుచేటని, వెంటనే సౌచాలయాల నిర్మాణానికి నిధుల మంజూరు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి కిరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం ప్రభుత్వ పాఠశాలల సమస్యలపై సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహిన్‌మల్లా ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్




సోషల్ టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని,ఎంబి పాఠశాలలో ఉపాధ్యాయులను రిక్రూట్మెంట్ చేయకపోవడం వల్ల విద్యార్థుల సంఖ్య తగ్గిందని గతంలో పదవ తరగతి వరకు ఉన్న పాఠశాల నేడు ఏడవ తరగతి వరకే కుదింపు చేశారని అన్నారు. ఎంబి పాఠశాలకు తక్షణమే ఉపాధ్యాయులను నియమించాలన్నారు. ప్రిన్స్ లాడ్జి ఎదురుగా ఉన్న ఎంబి పాఠశాలకు సంబంధించిన స్థలంలో సొంత పాఠశాల భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. ఎంబి పాఠశాలను మరో రవీంద్ర పాఠశాల గా మార్చవద్దని కోరారు. బుర్దపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు సోషల్ టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని మనబడి మన బస్తీ కార్యక్రమంలో భాగంగా ఉన్న సౌచాలయాలను కూల్చి వేయడం వల్ల విద్యార్థినీలు టాయిలెట్స్ కు బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలో తరగతి గదుల సమస్య తీవ్రంగా ఉందని మూడు తెలుగు ఒక సోషల్ టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ 70 మంది విద్యార్థులకు కూర్చోవలసిన చోట 120 మంది విద్యార్థులు కూర్చుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాక్టీసింగ్ హై స్కూల్ పాఠశాలలో సౌచాలయాలను కూల్చి వేయడం వల్ల విద్యార్థులందరూ టాయిలెట్స్ కు బయటికి వెళ్తున్నారని దీనివల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని విద్యార్థుల సంఖ్యకనుగుణంగా సౌచాలయాలు అదనపు గదులను నిర్మించాలని డిమాండ్ చేశారు. బాలుర ఉన్నత పాఠశాలలో ఉన్న టాయిలెట్స్ కూల్చివేయడం వల్ల విద్యార్థులు బయటికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు రెండు జతల యూనిఫార్మ్ పాఠశాలలో ఇవ్వాల్సి ఉండగా ఇప్పటికీ కేవలం ఒకే జత మాత్రమే వచ్చిందన్నారు ఏ ప్రభుత్వ పాఠశాల కు సొంత క్రీడా మైదానం లేదని ప్రతి పాఠశాలకు సొంత క్రీడామైదానం నిర్మించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేసే బియ్యం నాణ్యంగా లేకపోవడం వల్ల, భోజనం నాణ్యంగా ఉండటం లేదని కొన్ని పాఠశాలలో మెనూ సక్రమంగా అమలు చేయడం లేదని తక్షణమే విద్యాధికారులు పాఠశాలలను సందర్శించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఇవ్వవలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న మన ఊరు మనబడి నిర్మాణాలను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులను కలుపుకొని ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కో కన్వీనర్ అంజి, శైలేష్ కుమార్, అనిల్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన ఎస్ఐ, జర్నలిస్టు

**మెదక్, జూలై9(నమస్తే ఉదయం):** లంచం తీసుకుంటుండగా ఓ ఎస్ఐని ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మధ్యవర్తిగా వ్యవహరించిన ఓ జర్నలిస్టును కూడా అరెస్టు చేసారు. మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ స్టేషన్ ఎస్ఐ ఆనంద్ గౌడ్ ఇసుక తరలిస్తున్న ఓ






టిప్పర్ ను పట్టుకున్నారు. స్వాధీనంలో ఉన్న టిప్పర్‌ను ఇవ్వడానికి 20 వేల రూపాయలు డిమాండ్ చేసారు.

బిక్కనూర్‌కు చెందిన "మెట్రో ఈవినింగ్ జర్నలిస్టు" మస్తాన్ మధ్యవర్తిగా ఉన్నాడు. బాధితుడి పిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు లంచం తీసుకుంటుండగా సోమవారం రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

# టీయూడబ్ల్యూజే కార్యదర్శిగా ఎన్నికైన కొంపల్లి శ్రీకాంత్ రెడ్డిని సత్కరిస్తున్న రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, జూలై 9(నమస్తే ఉదయం):** టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కొంపల్లి శ్రీకాంత్ రెడ్డిని హెచ్ యూ జె ఆధ్వర్యంలో సన్మానించారు. మంగళవారం నగరంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మీడియా అకాడమి చైర్మెన్ కె శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మెన్ దేవులపల్లి అమర్, నరేందర్ రెడ్డి, రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు విరహత్ అలీ, జాతీయ నాయకులు కల్లూరి సత్యనారాయణ హైద్రాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ అధ్యక్షుడు శిగ శంకర్, కార్యదర్శి షౌకత్ తదితరులు పాల్గొన్నారు.



# నడిగడ్డ గుండెల నిండా గులాబీ జెండా..

**బంగ్లా + బండ్ల =ఎనుముల ఒకటై నడిగడ్డ ప్రజల గొంతు కోశారు**

**త్వరలో గద్వాల్‌లో బీఆర్ఎస్ ప్రజా ఆత్మ గౌరవ భారీ బహిరంగ సభ**

**ముఖ్య అతిథులుగా కేటీఆర్, హరీష్ రావు**

**గద్వాల్ నియోజకవర్గంలో ప్రజల పార్టీ బీఆర్ఎస్**

**కాంగ్రెస్, బిజెపిలు ఎవరివో అందరికీ తెలుసు**

**గద్వాల్ నియోజకవర్గ అభివృద్ధికి బాటలేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం**

**రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్**

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 9(నమస్తే ఉదయం):** సమైక్యాంధ్ర పాలకుల ఏలుబడిలో దశాబ్దాల పాటు దగాపడిన గద్వాల్ నియోజకవర్గాన్ని,అభివృద్ధి బాటలో అడుగులు వేయించింది బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వమేనని,దాన్ని ఈ ప్రాంత ప్రజలు ఎన్నటికీ మరువరని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. మంగళవారం గద్వాల్ జిల్లా కేంద్రంలో పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో బల్గేర హనుమంతు నాయుడు, నాగర్ దొడ్డి వెంకట్రాములు,విష్ణు వర్ధన్ రెడ్డి,కిషోర్ ,ప్రకాష్ గౌడ్ తదితరులతో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్ల పెండింగ్ పనులు పూర్తి చేయడంతో పాటు, మిషన్ కాకతీయ ద్వారా చెరువులన్నింటికీ మళ్ళీ జీవం పోసింది కేసీఆర్ సర్కారేనన్నారు. ప్రజల కోరిక మేరకు గద్వాల్ కేంద్రంగా జోగులాంబ జిల్లాను ఏర్పాటు చేయడంతో పాటు అద్భుతమైన పరిపాలన భవనాలనతో పాటు మెడికల్, నర్సింగ్ కళాశాలలను నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు..

రైతు బంధు, భీమా, కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్, గురుకులాలు తదితర 450కి పైగా సంక్షేమ పథకాలు, నిర్లక్ష్యానికి గురైన గద్వాల్ ప్రాంతానికి సంజీవనిలా పనిచేశాయన్నారు. కానీ ఏడు నెలలుగా సీఎం రేవంత్ రెడ్డి తీరు మాత్రం కన్న తల్లికి తిండబెట్టలేనోడు, పిన తల్లికి బంగారు గాజులు చేయిస్తానని ప్రగల్భాలు పలికినట్లుగా ఉందన్నారు. స్వంత జిల్లా జనానికి మాటలు, ఢిల్లీకి మూటలు విధానాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాటిస్తున్నదని అన్నారు. రైతు బంధు రాక, కరెంట్ కోతలు, విత్తనాలు, ఎరువుల కొరతతో పాలమూరు పల్లెలు విలవిలాడు తుంటే, సీఎం మాత్రం ఫిరాయింపుల పనిలో బిజీగా గడుపుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెడ్పీ చైర్మన్ పీఠంతో పాటు అన్నింటినీ సునాయాసంగా కైవసం చేసుకుంటుందన్నారు. బాబు చేతిలో మెదడు, మోడీ చేతిలో మెడ, ఢిల్లీ గాంధీల జేబులో చేతులు పెట్టి విహరిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్ కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కేసీఆర్ నాయకత్వమే తెలంగాణ రాష్ట్రానికి రక్ష అని అన్నారు. ఒకరిద్దరు ప్రజా ప్రతినిధులు పార్టీ



ప్రజలకిచ్చిన హామీలన్నీ అమలు చేసేదాకా ,నడిగడ్డలో బీఆర్ఎస్ ఊరూరా జనపోరును ఉధృతం చేస్తుందన్నారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా, నడిగడ్డలో పెండింగ్ పనుల పూర్తి, ప్రతి ఇంటి మహిళకూ నెలనెలా రూ. 2,500 పింఛన్లు 4వేలకు పెంపు తదితర అనేక కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీల అమలు కోసం రాజీలేని పోరాటం చేస్తామన్నారు.

ఇప్పటికే కాంగ్రెస్ అన్యాయాలపై నిరుద్యోగులు, విద్యార్థులు పోరాటం మొదలుపెట్టారని, రైతులు, మహిళలు, బీసీ, దళిత, మైనారిటీలు కూడా ఆగ్రహంతో ఉన్నారని, వారూ తిరగబడటం ఖాయమని అన్నారు. నడిగడ్డలో రాబోయే స్థానిక సంస్థల మారినా, బలమైన నేతలు, ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వెంటే ఉన్నారని అన్నారు. గద్వాల్ నియోజకవర్గంలో నిజమైన ప్రజల పార్టీ బీఆర్ఎస్ పార్టీ అయితే, బిజెపి, కాంగ్రెస్ లు ఎవరివో అందరికీ తెలిసిన సత్యమేనన్నారు. త్వరలో గద్వాల్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ఆత్మ గౌరవ భారీ బహిరంగ సభను నిర్వహించి, కేటీఆర్, హరీష్ రావులను ముఖ్య అతిధులుగా ఆహ్వానిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు హన్మంతు నాయుడు, నాగర్ దొడ్డి వెంకట్ రాములు, టీఆర్ఎస్వి నాయకులు మోనేష్, మల్లికార్జున్, వీరేష్, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి నియోజకవర్గంలో పెండింగ్ పనులను సకాలంలో పూర్తిచేయండి

**సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తాం...**

**అధికారులు ప్రొటోకాల్ పాటించకపోతే సహించేది లేదు...**

**వర్షాకాలంలో తలెత్తే సమస్యలపై సత్వరం స్పందించండి...**

**కూకట్‌పల్లి జోనల్ కమీషనర్‌తో ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు, కార్పొరేటర్ల సమావేశం....**

**కూకట్‌పల్లి, జూలై 9 (నమస్తే ఉదయం):** కూకట్‌పల్లి నియోజకవర్గంలో పెండింగ్ పనులను పూర్తి చేయడంతో పాటు స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్ పల్లి జోనల్ కమీషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి కోరారు. మంగళవారం కూకట్ పల్లి నియోజకవర్గ కార్పొరేటర్లతో కలిసి జోనల్ కమీషనర్ కార్యాలయంలో అపూర్వ చౌహాన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజకవర్గంలోని పరిస్థితులను వివరించారు. వర్షాకాలంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా జోనల్ కమీషనర్కు సూచించారు. చెరువులు, కుంటలలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించడం ద్వారా దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

నాలాలలో పేరుకు పోయిన చెత్తాచెదారాలతో పాటు మట్టి(సిల్ట్) తొలగించడం ద్వారా నాలాలు పొంగిపొర్లకుండా మురుగునీరు పరిసర కాలనీలు, బస్తీలను ముంచెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

గత ప్రభుత్వ హాయాంలో సుమారు దాదాపు రూ. వంద కోట్లకు పైగా నిధులను మంజూరు చేసి అభివృద్ధి పనులను మొదలుపెట్టామని, అట్టి పనులను సకాలంలో పూర్తిచేయ కపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే పెండింగ్ పనులను పూర్తి చేసేలా చొరవ తీసుకోవాలని కోరారు.




నూతనంగా జడ్‌సిగా పదవి బాధ్యతలు స్వీకరించిన అపూర్వ చౌ హాన్ ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి నియోజకవర్గంలో నెల కొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉండటంతో పాటు ఎప్పుడు పిలిచినా వచ్చేందుకు సిద్ధమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులకు సూచించారు. కూకట్పల్లి, మూసాపేట సర్కిళ్లకు చెందిన అధికారులు ఎవరైనా పనితీరులో నిర్లక్ష్యం వహిస్తే బదిలీ చేసి కొత్తగా సమర్థ వంతమైన అధికారులను నియమించా లన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ల ప్రోటోకాల్ విషయంలో ఏ చిన్న లోటుపాట్లకు తావులేకుండా చూడాలని జోనల్ కమీషనర్‌ను కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా సహకరించేందుకు సిద్ధంగా ఉన్న ప్రజా ప్రతినిధుల విషయంలో అధికారులు ప్రోటోకాల్ పాటించకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తే సహించబోమని ఎమ్మెల్యే తెలిపారు.

అనంతరం నియోజకవర్గంలోని ఓల్డ్ బోయినపల్లి, బాలానగర్, ఫతేనగర్, మూసాపేట, అల్లాపూర్, బాలాజీనగర్, కేపీహెచ్బీ కాలనీ, కూకట్ పల్లి డివిజన్ల పరిధిలో నెలకొన్న సమస్యలపై కార్పొరేటర్లు ముద్దం నర్సింహ్మాయాదవ్, ఆవుల రవీందర్రెడ్డి, పండాల సతీష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ తూము శ్రావన్, సబీహాబేగం, పగుడాల శిరీషా బాబురావు, మందడి శ్రీనివాస రావు, జూపల్లి సత్యనారాయణ రావులు అందించిన వినతి పత్రాలను జోనల్ కమీషనర్ కు అందజేశారు. నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి కార్పొరేటర్లు సూచించిన స్థానిక సమస్యల పరిస్కారం కోసం నిధులను వెచ్చించాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కోరారు.



# బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**గద్వాల,జూలై9(నమస్తే ఉదయం):** ధరూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల(హె సి) నుంచి బదిలీపై వెళ్లిన హెచ్ఎం రేవతి సహోపాధ్యాయులు నీలావతిని మంగళవారం ఘనంగా సన్మాన చేశారు. హెచ్ఎం రేవతి స్వంత ఖర్చులతో పాఠశాల ప్రహారీ గోడ నిర్మించి పాఠశాలను అభివృద్ధి చేశారన్నారు. హెచ్ఎం రేవతి చేస్తున్న కృషి అభి నందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యాయులు జ్యోత్స్న, గ్రామస్తులు శీను, స్వప్న రోజా అశోక్, జయమ్మ, వజ్రమ్మా తదితరులు పాల్గొన్నారు.





**ప్రధాన మార్గంలో నడిచేదారి లేక రాకపోకలకు అంతరాయం**


**పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు.**

**గత్యంతరం లేక ట్రాన్స్‌ఫర్ మార్ పక్క నుంచి వెలుతున్న విద్యార్థులు.**

# శివరాంపల్లిలో కొనసా.....గుతున్న పైపులైన్ పనులు

**రాజేంద్ర నగర్, జూలై 9(నమస్తే ఉదయం):** శివరాం పల్లిలో జరుగుతున్న పైపులైన్ నిర్మాణం మరో కాళేశ్వరం ప్రాజెక్టు పనులు కాదు, పాలమూరు ప్రాజెక్టు పనులు అంతకన్నా కావు. ఇది రాజేంద్ర నగర్ సర్కిల్లోని శివరాం పల్లిలో సుమారు 80 లక్షలతో నిర్మిస్తున్న వరద నీటి పైపులైన్ పనులు నెలల తరబడి కొనసాగు తుండటంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బస్తీ లోనుంచి బెంగుళూరు జాతీయ రహదారికి వెళ్లాలంటే ఇదే ప్రధాన మార్గం కావడం తో ఆలస్యం గా జరుగు తున్న పనుల వల్ల రాకపోకలు నిలిచిపోయాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం తో ఈ పనులు నత్తనడకన కొనసాగుతుండటంతో ప్రజలు సుమారు నెల రోజులుగా నానా అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా సమీపంలోనే ప్రభుత్వ పాఠశాల, హాస్టల్స్ ఉండ టంతో విద్యార్థులతో పాటు స్థానికులు రాకపోకలు సాగించలేక పోతున్నారు. ఈ పనులను త్వరగా పూర్తి చేసేందుకు అధికా రులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు. ఈ కాలువ నిర్మిస్తున్న దారిలో విద్యుత్ ట్రాన్సర్ ఉండటం విద్యార్థులు, ప్రజలు భయం... భయంతో పక్కనుంచి వెళుతున్నారు. అధికారులు మాత్రం వెంటనే ఈ పనులను పూర్తి చేస్తామని చెబుతున్నారు.






సింహం దాడి చేసిన ఘటనలో గాయాలపాలైన కేర్ టేకర్, నెహ్రూ జువాలజీ కల్ పార్క్

# నెహ్రూ జూలాజికల్ పార్కులో కేర్‌టేకర్ సయీద్ హుస్సేన్‌పై సింహం దాడి..

**రాజేంద్రనగర్,జులై 09(నమస్తే ఉదయం):** నెహ్రూ జూలాజికల్ పార్కులో సోమవారం ఓ సింహం జంతు సంరక్షకుడిపై పంజా విసిరింది. సింహాలు ఉండే ఎన్‌క్లోజర్‌ను పరిశుభ్రం చేసేందుకు వెళ్లిన జంతు సంరక్షకుడు సయీద్ హుస్సేన్‌పై ఓ సింహం దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. ఆ సింహం దాడి నుంచి జంతు సంరక్షకుడు సయీద్ హుస్సేన్ తప్పించుకున్నాడు. అప్రమత్తమైన జూసిబ్బంది.. హుస్సేన్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. సింహాలు ఉండే ఎన్‌క్లోజర్ వద్ద జూ సిబ్బంది పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసింది. ప్రస్తుతం హుస్సేన్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. వారం రోజుల క్రితం సయీద్ ఫర్హాన్ అనే సిబ్బందిని పాము కరిచిన సంగతి తెలిసిందే.. జంతువులు ఉండే ఎన్‌క్లోజర్‌ను శుభ్రం చేస్తుండగా, పాము ఫర్హాన్‌ను కరిచినట్లు జూ సిబ్బంది తెలిపారు. ప్రస్తుతం ఫర్హాన్ ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఫర్హాన్ మూత్రం పిండం దెబ్బతిన్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయనకు నెఫ్రాలజిస్ట్ డాక్టర్ల ఆధ్వర్యంలో చికిత్స కొనసాగు తోన్నట్లు తెలుస్తోంది.




ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవంలో మాట్లాడుతున్న నాయకుడు రావుల కృష్ణ



జెండాకు వందనం స్వీకరిస్తున్న ఏబివిపి నాయకులు

# ఘనంగా 76వ జాతీయ విద్యార్థి దినోత్సవం...

**శంషాబాద్,జూలై 9( నమస్తే ఉదయం):** 76వ జాతీయ విద్యార్థి దినోత్సవం వేడుకలను అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శంషాబాద్ జిల్లా ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా 1200 మంది విద్యార్థులతో శోభ యాత్ర. సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రావుల కృష్ణ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు సాయి బాబా, జిల్లా కన్వీనర్ చాకలి మహేష్, ఆల్ ఇండియా ఆర్కేఎం. కో కన్వీనర్ మణికంఠ, రాష్ట్ర ఎస్ ఎఫ్ డి. కో కన్వీనర్ ప్రదీప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అఖిల్, శివ, అఖిల్, చరణ్, తిరుపతి, దినేష్, విజయ్, చందు, పవన్, చరణ్, శరవణ, శ్యామ్, బంటి, వినయ్, పృథ్వీ, సాయి, హరి, అనుష, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

**- ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్**

**రాజేంద్రనగర్, జూలై9(నమస్తే ఉదయం):** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని శాసనమండలి సభ్యులు మీర్జా రెహమత్ బేగ్ అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ ఎం ఎం పహాడి సమీపంలో గల మీర్ ఆలం పార్కులో ఆయన మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటలున్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మనుగడ సాధ్యమన్నారు. వర్షాకాలంలో పెద్ద ఎత్తున పాఠశాలల్లో, క్రీడా మైదానాలు, పార్కులు, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో మజ్లీస్ పార్టీ నాయకులు నవాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




మిరాలం పార్కు మొక్కలు నాటుతున్న శాసనమండలి సభ్యులు మీర్జా రహ్మత్ బేగ్

మంత్రి సీతక్కకు శుభాకాంక్షలు తెలుపుతున్న కోరని రాజ్ కుమార్





# ములుగు నియోజకవర్గంలో ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు


**ములుగు, జూలై9(నమస్తే ఉదయం):** పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డి.అనసూయ సీతక్క జన్మదిన వేడుకలు మంగళ వారం ములుగు నియోజకవర్గంలో అభిమానులు కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. వందల సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉరేగింపు నిర్వహించి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

**రాజేంద్రనగర్ నుంచి ములుగుకు వెళ్లి సీతక్కకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు :**

సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజేంద్రనగర్‌కు చెందిన అక్కిరాజు రాదేశ్యామ్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర మాజీ సలహాదారులు కె. కృష్ణమాచారి, పార్టీ నాయకులు, బుద్వేల్ అరుంధతి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కోరని రాజ్ కుమార్‌తో పాటు శ్యామ్‌లు రాజేంద్రనగర్ నుంచి ములుగు నియోజకవర్గానికి వెళ్లి మంత్రి సీతక్కకు జన్మదిన శుభా కాంక్షలు తెలియజేశారు.

# శ్రీ వల్లీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శించుకున్న మాజీ సర్పంచ్ భీమ్ రెడ్డి

**కొత్తకోట, జూలై 9(నమస్తే ఉదయం):** కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామం మాజీ సర్పంచ్ మూలమల్ల భీమ్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ ఎం జయ సింహ రెడ్డి పరిమళ దంపతులు పాణ్యం మండలం కొత్తూరులో వెలసిన శ్రీ వల్లీ సుబ్రమణ్య స్వామి ను దర్శించుకున్నారు. మాజీ సర్పంచ్ భీం రెడ్డి, సీనియర్ జర్నలిస్టు జయ సింహ రెడ్డి, పరిమళ కు ఆలయ పూజారులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకంతో పాటు పూజలు నిర్వహించారు. పూజారులు వేద ఆశీర్వచనం చేసి సత్కరించారు.



బ్రాహ్మణ స్వామి దర్శించుకున్న మాజీ సర్పంచ్ భీమ్ రెడ్డి

# లక్ష్మి గూడా బుల్ బుల్‌కుంట ఆధునీకరణ పనులు పూర్తి చేయాలి

**నీటిపారుదల శాఖ అధికారులకు వినతి పత్రం అందజేసిన అడికె మహేందర్**

**రాజేంద్రనగర్, జూలై9(నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని లక్ష్మీగూడ బుల్ బుల్ కుంట ఆధునీకరణ పనులు అసంపూర్తిగా నిలిపివేశారని ఆ పనులు వెంటనే పూర్తి చేయాలని రాజేంద్రనగర్ సర్కిల్ చెరువుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు అడికె మహేందర్ నీటిపారుదల శాఖ అధికారులకు వినతి పత్రం అందజేశారు. మంగళవారం నీటిపారుదల శాఖ అధికారులను కలిసి మహేందర్ బుల్ బుల్ కుంట కోసం 1.6 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని అయితే అధికారులు నిర్లక్ష్యంగా పనిచేయడంతో చెరువు అన్యాక్రాంతమవుతుందని ఆయన ఫిర్యాదుల పేర్కొన్నారు. చెరువు ఆధునీకరణ పనులు చేపట్టి ప్రజలకు అహల్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని కోరారు.



నీటి పారుదల అధికారులకు ఫిర్యాదు చేస్తున్న చెరువుల పరిరక్షణ సమితి అధ్యక్షులు అడికె మహేందర్

# ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి రూ. 24 వేల కనీస వేతనం ఇవ్వాలి

**కూకట్‌పల్లి యూపీఎస్సీ వైద్యాధికారునికి వినతి పత్రం అందించిన ఆశా వర్కర్లు**

**కూకట్‌పల్లి, జూలై 9 (నమస్తే ఉదయం):** బాలానగర్ మండల పరిధిలోని పిహెచ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని యూపీఎస్సీ కూకట్ పల్లి సెంటర్ లో వైద్యాధికారిణి రమ్యకు మంగళవారం ఆశా వర్కర్లు వినతిపత్రాన్ని



అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లు సీఐటీయు అనుబంధ సంఘం సీనియర్ నాయకురాలు సబియా, డి.అనిత లు మాట్లాడుతూ ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి మాకు పారితోషకం వద్దని, కనీస వేతనాలు కావాలని అన్నారు. అదేవిధంగా రిటైర్మెంట్ బెనిఫిట్ కింద ఇఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. ఈ నెల జులై10న జరిగే కార్మికుల డిమాండ్ డే ను జయప్రదం చేయాలని ఆశా కార్మికులను కోరారు. ఈ కార్యక్ర మంలో హేమీమ, రమ, మంజుల, అఖిల, ఆశ, పద్మ, స్వర్ణ, సోమలత, తదితరులు పాల్గొన్నారు.

# దూకుడు పెంచిన రాజేంద్రనగర్ టౌన్ ప్లానింగ్ అధికారులు

**రాజేంద్రనగర్, జూలై9(నమస్తే ఉదయం):** అత్తాపూర్ అంబియెన్స్ గేటుకు ముందు భాగంలో హరి హెూమ్ సంస్థ నిర్వాహకులు వేసిన షెడ్డును మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు తొలగించారు. రెసిడెన్షియల్ కాలనీలో కమర్షియల్ బిజినెస్ కోసం షెడ్డు వేసి ఇబ్బందులు కలిగిస్తున్నారని వచ్చిన ఫిర్యాదుల మేరకు రాజేంద్రనగర్ టౌన్ ప్లానింగ్ అధికారులు షెడ్డు తొలగించడానికి వెళ్లగా షెడ్డు వేసిన వారు టౌన్ ప్లానింగ్ సిబ్బందితో గొడవకు దిగారు. ఓ దశలో టౌన్ ప్లానింగ్ విభాగం చైన్మెన్ రమేష్ పై చేయి చేసుకోవడానికి ప్రయత్నించారు. సమాచారం అందుకున్న టౌన్ ప్లానింగ్ విభాగం ఏసిపీ అబ్దుల్ ఖాదర్ సంఘటన స్థలానికి చేరుకొని షెడ్డును కూల్చి వేయించారు.




అత్తాపూర్ అంబియెన్స్ ఫోర్ట్ గేటు ముందు వేసిన షెడ్డు ను తొలగిస్తున్న రాజేంద్రనగర్ టౌన్ ప్లానింగ్ అధికారులు

## మానవాళి మనుగడకు
# మొక్కే శ్రీరామరక్ష...

### - ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ...



**కూకట్‌పల్లి, జూలై 9 (నమస్తే ఉదయం):** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో గల వినాయక పార్క్‌లో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమానికి శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగరావులో ముఖ్యయ అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వన మహోత్సవం సందర్భంగా ఈ రోజు మొక్కలు నాటడం చాలా సంతోషకరమైన విషయం అని, ప్రతి కాలనీలో వనమహోత్సవం హరిత వైభవోత్సవం గా విరాజిల్లునని, కాలనీలు పచ్చని మణిహారం గా మారునుందని అన్నారు. కాలనీలో ప్రధాన రహదారికిరువైపుల, అంతర్గత రోడ్లలో మొక్కలు నాటడం జరిగినది అని, కాలనీ లో ప్రతి ఒక్కరు బాగసామ్యం అయి మొక్కలు పెట్టి వాటిని పెంచి పెద్ద చేసే బాధ్యత తోసుకోవడం అభినందనియం అని, మొక్కలు నాటడం ద్వారా అపార్ట్మెంట్ వాసులు, చుట్టపక్కల కాలనీల వాసులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేశారు. గత ప్రభుత్వం హయాంలో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమం చేపట్టి, మన తెలంగాణ రాష్ట్రాన్ని పచ్చని మణిహారంగా మార్చడం జరిగినది అని అన్నారు. అటవీ శాతాన్ని పెంచాలన్న సదుద్దేశంతో తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ 'తెలంగాణకు హరితహారం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు కోట్ల మొక్కలను నాటి సంరక్షించడంతో పచ్చదనం పరిఢవిల్లుతున్నది అని పేర్కొన్నారు.

ప్రజలకు ఉపయోగపడే మొక్కలు నాటుతామని, ఔషద గుణాలు గల మొక్కలు, పండ్ల జాతుల మొక్కలు నాటి ప్రజలకు ఉపయోగపడే మొక్కలు నాటి సంరక్షిస్తామని, హరిత హారం లో మొక్కలు నటాడమే కాకుండా వాటిని సంరక్షించి పెంచే బాధ్యత తీసుకున్నాం అని, హరితహారంతో తెలంగాణలో అడవుల శాతం పెరిగినది అని అన్నారు. ఈ మేరకు మొక్కలు నాటాలి-వాటిని కాపాడాలిఅని, మానవాళి మనుగడకు మొక్కే శ్రీరామ రక్ష అని, సమస్త జీవ కోటికి ప్రాణధారం మొక్కలు అని, కరోన వంటి విపత్కర పరిస్థితుల్లో ఆక్సిజన్ అవసరం గూర్చి ప్రతి ఒక్కరికి తెలుసునని కావున దీనిని అధిగమించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు తప్పనిసరిగా నాటాలని, మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.అదేవిధంగా ఖాళీ స్థలాలు,రోడ్లకు ఇరువైపులా,అన్ని రకాల అనువైన ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటాలి అని, నాటిన మొక్కలను తప్పనిసరిగా సంరక్షించాలని, మొక్కలు నాటాడమే కాదు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా మనదే అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యు బి డి మేనేజర్ రఘువీర్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగరావు, వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు, మాచర్ల భద్రయ్య, రాంచందర్, ఆంజనేయులు, చంద్ర మోహన్ సాగర్, సత్యనారాయణ, రవి,జగదీష్, ఆనంద్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను విడుదల చేస్తున్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్

## నూతన ఆవిష్కరణలకు రంగారెడ్డి జిల్లా
# వేదిక కావాలి :జిల్లా కలెక్టర్ శశాంక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 9(నమస్తే ఉదయం):** నూతన ఆవిష్కరణలకు రంగారెడ్డి జిల్లా వేదిక కావాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ... స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆవిష్కరణ ప్రదర్శించే నూతన ఆవిష్కరణల కోసం ప్రతి ఒక్కరూ ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు చేపట్టాలని సూచించారు.

విద్యాశాఖ అధికారులతో పాటు పలు శాఖల అధికారులు పాఠశాలలతో పాటు, గ్రామాల్లో ఈ కార్యక్రమం పై విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

ప్రస్తుత సంవత్సరంలో జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలతో తమ ప్రతిభకు పదును పెట్టే అవకాశం ఉందని తెలిపారు. ఈ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నదని, ఆగస్టు 15వ తేదీ స్వాతంత్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు.

గ్రామీణుల ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలతోపాటు తదితర ఆవిష్కరణలను ప్రదర్శిస్తారన్నారు. ఆసక్తి గల వారు ఆవిష్కరణ పేరు, ప్రదర్శనకు గల రెండు నిమిషాల వీడియో, ఆవిష్కరణలకు సంబంధించిన నాలుగు ఫొటోలు, 100 పదాలతో రాసి తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ వాట్సాప్ నంబర్ 9100678543 కు పంపాలని సూచించారు. పేరు, వయస్సు ఫొటో, వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరుతో వివరాలతో ఆగస్టు 3వ తేదీ లోపు పంపించాలన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇంటింటా ఇన్నోవేషన్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ , డిఆర్ఓ సంగీత, పిడి డీఆర్డీఎ శ్రీలత, డీపీఓ సురేష్ మోహన్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర రావు, అటవీ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి, డిస్ట్రిక్ ఇన్నోవేషన్ కో ఆర్డినేటర్ శ్రీ కొబ్బన్న వాసు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల్ జిల్లా కేంద్రంలో
# ఘనంగా ఏబీవీపీ76 వ ఆవిర్భావ దినోత్సవం

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 9(నమస్తే ఉదయం):** అఖిల భారత విజ్ఞప్తి పరిషత్ 7 6 వ్యవస్థాపక దినోత్సవం గద్వాల జిల్లా కేంద్రంలోని మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ కళాశాలలో కళాశాల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

మంగళవారం నిర్వహించిన ఏబీవీపీ 76వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య





అతిథిగా ప్రాంత ప్రత్యేక ఆహ్వానితులు సంబాగ్ ప్రముఖ్ బీజాపూర్ కరేందర్ నాథ్ విచ్చేశారు. ఈ సందర్భంగా సంబాగ్ ప్రముఖ్ బీజాపూర్ కరేందర్ నాథ్ మాట్లాడుతూ... జాతీయ విద్యార్థి దినోత్సవం (అఖిల భారతీయ విద్యార్థి పరిషత్)..1949 జూలై 9 న ప్రారంభమైన విద్యార్థి సంస్థ..మన దేశ ఘన చరిత్ర ఆధారంగా దేశ స్వాతంత్ర్యం కోసం బలిదానం అయిన లక్షలాదిమంది పోరాట స్ఫూర్తి కేంద్రంగా వ్యక్తి లో మార్పు కొరకు దేశం కోసం బతకాలి అంటూ వ్యక్తి మారితే వ్యవస్థ,దేశం మారుతది అని నమ్మి జ్ఞానం,శీలం, ఏకత లలో శక్తి ఉందని భావిస్తూ దేశ పునర్వైభవమే ధ్యేయంగా,విశ్వగురువుగా భారత్ మళ్ళీ ప్రపంచ పటాన నిలవడమే లక్ష్యంగా విద్యార్థుల కోసం విద్యార్థుల చేత విద్యార్థులే కలిసి పనిచేసి విద్యారంగ సమస్యలైనా, సామాజిక సమస్యలైనా, అందరితో కలిసి అందరికై ముందుండి పోరాడే విద్యార్థి సంస్థ..దేశానికి సరైన నాయకత్వాన్ని అందించే ప్రపంచంలో అతిపెద్ద జాతీయవాద విద్యార్థి సంస్థ.. నేడు 76 వ సంవత్సరంలో అడుగుపెడుతుందని శుభాకాంక్షలు తెలిపి విద్యారంగ సమస్యలపై మరింత పోరాటాలు చేస్తూ జాతీయ సమైకృతపై కృషి చేస్తామని తెలిపారు. ఎంతోమంది విద్యారులను ఉన్నత స్థాయికి ప్రయత్నం నిరం తరం కొనసాగిస్తుందని దేశానికి పటిష్టమైన నాయకత్వాన్ని అందిం చిందని ఏబీవీపీ ప్రపంచంలోనే మేటి ఉన్నతమైన భావజాలంతో ముందుకు సాగుతుందని ఇదే విధంగా ముందుకు సాగాలని కొని యాడారు. ఏబీవీపీ యొక్క ధ్యేయ యాత్ర విశేషాలు పంచుకొని విద్యార్థులను ఉత్సాహపరిచారు.

మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ డిగ్రీ కాలేజీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, జిల్లా వ్యవస్థ ప్రముఖ్, సురేష్, జిల్లా ప్రముఖ్ ఆంజనేయులు, జిల్లా కన్వీనర్ సురేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గణేష్, అశోక్, నరేష్, వీరశేఖర్, అనిల్, పూర్వ కార్యకర్తలు అప్సర్ భాషా, శ్రీనివాసులు, నరసింహ, తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో అతిపెద్ద జాతీయవాద
# విద్యార్థి సంస్థ ఏబీవీపీ...

### భారతదేశాన్ని విశ్వ గురువుగా తీర్చిదిద్దడమే ఏబీవీపీ యొక్క లక్ష్యం...

### ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు...



**కూకట్‌పల్లి, జూలై 9 (నమస్తే ఉదయం):** ఏబీవీపీ కూకట్ పల్లి జిల్లా ఆధ్వర్యంలో 76 వ జాతీయ విద్యార్థి దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ విద్యార్థి దినోత్సవం సందర్భంగా 3000 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కూకట్‌పల్లి విభాగ్ వ్యవస్థ ప్రముఖ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఏబీవీపీ (అఖిల భారతీయ విద్యార్థి పరిషత్) 1949 జూలై 9న ఐదు మందితో ప్రారంభమైన విద్యార్థి పరిషత్ స్వాతంత్ర్యం కోసం, జాతీయ జెండా కోసం బలిదానం అయ్యి దేశం కోసం ప్రాణాలు విడిచారని తెలిపారు. దేశ పునర్వైభవమే ధ్యేయంగా, భారత్‌ని విశ్వగురువుగా ప్రపంచంలో నిలవడమే లక్ష్యంగా విద్యార్థుల కోసం, విద్యారంగ సమస్యలైనా, సామాజిక సమస్యలైనా, అందరితో కలిసి ముందుండి పోరాడే విద్యార్థి పరిషత్ దేశానికి సరైన నాయకత్వాన్ని అందించే విధంగా ప్రపంచంలో అతిపెద్ద జాతీయవాద విద్యార్థి సంస్థగా నేడు 76 వ సంవత్సరంలో అడుగుపెడుతుందని తెలిపారు. కళాశాల క్యాంపస్లో సంఘవిద్రోహ శక్తులు, జాతీయ వ్యతిరేక శక్తుల్ని తరిమికొట్టే వ్యక్తి నిర్మాణం ద్వారా జాతీయ పునర్నిర్మాణం సాధించాలని సంకల్పంతో కొనసాగాలని అన్నారు. విద్యార్థులంతా విద్యారంగ సమస్యలపై మరింత పోరాటాలు చేస్తూ జాతీయ సమైక్యత కోసం కృషి చేస్తూ, భారత్ నీ విశ్వ గురువుగా తయారు చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జిల్లా కన్వీనర్ ప్రతి గౌడ్, స్టేట్ వర్కింగ్ మెంబర్ మనిషా, నగర కార్యదర్శి ధనంజయ్, సంయుక్త కార్యదర్శి రాఘవేంద్ర, మేఘ, ఉదయ్, చరణ్, తేజ, నాగేష్, మురళీ, మని నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.





సన్మాన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న పాలమూరు ఎంపీ డీకే అరుణ, పాలమూరు ఎంపీ డీకే అరుణను ర్యాలీతో స్వాగతిస్తున్న బిజెపి నాయకులు

# నా గెలుపును ఎవరు ఆపలేకపోయారు

### వారు కుర్చీల కోసమే రాజకీయాలోకి వచ్చారు

### నా గెలుపు లక్ష్యంగా పని చేసిన కార్యకర్తలకు ధన్యవాదాలు : ఎంపీ డీకే అరుణ

**గద్వాల జిల్లా ప్రతినిధి, జూలై 9(నమస్తే ఉదయం):** పార్లమెంట్ ఎన్నికల్లలో పాలమూరు నుంచి పోటీ చేసిన నన్ను ఓడించడానికి ఇక్కడి నాయకులు ఎన్నో శపథాలు చేశారని నా గెలుపును ఎవరు ఆపలేకపోయారని, నా గెలుపు కోసం కృషిచేసిన కార్యకర్తలకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నాని పాలమూరు ఎంపీ డికే అరుణ అభినందన సభలో తెలియజేశారు. పాలమూరు ఎంపీగా గెలిచిన డికే అరుణ తొలిసారిగా గద్వాలకు వచ్చిన సందర్భంగా మంగళవారం గద్వాల పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ వీ ఈ వెంట్ హాల్ అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆమెను గజమాలతో సన్మానించారు. అనంతరం నిర్వహించిన సభలో ఎంపీడీకే అరుణ మాట్లాడుతూ.... ఎంపీ ఎన్నికల్లో ముందే చెప్పిన పాలమూరు నుండి గెలుస్తానని అదే విధంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్‌కు గద్వాల నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వడం జరిగిందన్నారు.

నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ కు భారీ మెజార్టీ ఇచ్చినందకు కార్యకర్తలకు శిరస్సు వంచి ధన్యవాదాలు తెలిపారు.

గద్వాల్ నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు మనం చూస్తున్నాము. ఎన్నికల ముందు కుర్చీల కోసమే మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లోకి చేరి ఓడిపోయిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల లో సరిత ను ఓడగొట్టిందెవరో ప్రజలకు తెలుసు అని ఆమె శపథాలు చేసి పాలమూరులో నన్ను ఓడగొట్టడానికి ఊరూరా తిరిగి ప్రచారం చేశారనీ ఆరోపించారు. 25 ఏండ్లుగా ప్రజల అభివృద్ధి కోసం పని చేశామని పాలమూరు ప్రజలకు నా గురించి తెలుసు కాబట్టే పాలమూరు ప్రజలు ఆదరించి గెలిపించారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో గద్వాలలో ఏమి అభివృద్ధి జరిగిందని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఏమి చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరాడని విమర్శించారు. ఇప్పుడు దొంగలు దొంగలు ఒకటయ్యి నడిగడ్డను దోచుకోవడానికి వచ్చారని ఎద్దేవ చేశారు. ఎన్నికల స్టంట్ లో భాగంగా గద్వాలలో అదరబాదరగా మెడికల్ కాలేజీ ఓపెన్ చేశారు కానీ ఎంసీఏ గైడ్ లైన్స్ నిబంధనలుపాటించ లేదని రద్దు చేసిందన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎంసిఐ చెప్పిన అన్ని వసతులను కల్పించి మెడికల్ కళాశాల అందుబాటులోకి తీసుకుని వచ్చేలా ఎమ్మెల్యే పని చేయాలని సూచించారు. నెట్టెంపాడు, గట్టు, జూరాల ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు తమ వంతుగా కృషి చేస్తామన్నారు

ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీ రాములు, నాయకులు భరత్ ప్రసాద్, వనపర్తి మాజీ జెడ్పి చైర్మన్ లోక నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్‌లోనే మైలార్ దేవులపల్లిని
# ఆదర్శంగా తీర్చిదిద్దుతా...

### దశలవారీగా అభివృద్ధి చేస్తా : కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి..



**రాజేంద్రనగర్,జులై 09(నమస్తే ఉదయం):** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నామని రాజేంద్ర నగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే, మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.డివిజన్ పరిధిలోని బుద్వేల్ రైల్వేస్టేషను కాలనీలో స్థానికుల విజ్ఞప్తి మేరకు కాలనీలో నెలకొన్న సీసీ రోడ్డు,భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ తదితర సమస్యల పరిష్కారం,మౌలిక సదుపాయాల కల్పన కోసం కార్పొరేటర్ మంగళవారం జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు, పార్టీ నాయకులతో కలిసి విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను స్వయంగా స్థానికులను అడిగి తెలుసుకున్నారు.కాలనీల్లో ముఖ్యంగా భూగర్భ డ్రైనేజీ,రోడ్లు,వీధిదీపాల సమస్యలున్నాయని, వెంటనే పరిష్కరించాల్సిందిగా కాలనీ వాసులు వారి దృష్టికి తీసుకువచ్చారు.స్పందించిన తోకల శ్రీనివాస్ రెడ్డి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.సంబంధిత అధికారులతో చర్చించి, సమస్యలను పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రజలు ఉద్దేశించి మాట్లాడుతూ...ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారిగా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.ప్రత్యేక ప్రణాళిక, కార్యాచరణతో ముందుకు వెళ్తున్నమన్నారు.డివిజన్ వ్యాప్తంగా నెలకొన్న సమస్యలను పరిశీలించి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు వివరించారు.ప్రజా ఇబ్బందులను తొలగించేందుకు చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సకాలంలో పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులు,కాంట్రాక్టర్లలను ఆదేశించారు.పెండింగ్ పనులను వెంటనే పూర్తిచేయడానికి ప్రణాళికలు ఏర్పాటు చేయటానికి అధికారులకు ఆదేశించారు.

ఎక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతున్న సమాచారం అందిస్తే పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.అధికారులు కూడా సమస్యలను వెనువెంటనే గుర్తించి పరిష్కరించాలన్నారు.బస్తీల ప్రజలకు కనీస సౌకర్యల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, డివిజన్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. నాయకులు, కార్యకర్తలు నిత్యం ప్రజల్లో ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. మైలార్ దేవులపల్లి డివిజన్‌ను గ్రేటర్‌లోనే అభివృద్ధిలో ఆదర్శవంతంగా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.కేవలం ఎన్నికల ముందే రాజకీయాలు చేయాలని..తరువాత ప్రతిఒక్కరూ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సర్కిల్ ఏఈ నరసింహ మూర్తి,వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, హెచ్ఎండబ్ల్యూఎస్,ఎస్ బి మేనేజర్ జియా,వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్,

స్ట్రీట్ లైట్స్ మెయింటెనెన్స్ అధికారి సురేందర్, నాయకులు మహేందర్, కిషోర్,ఎన్.జగన్,భారత్, శ్రీకాంత్ రెడ్డి, రామారావు, బాబు, అదిముల శేఖర్, రజిత,భాలమణి,కాలనీ ప్రజలు,జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**Printed and Published MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy,Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.Damodhar Reddy. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733